


# వన్ నేషన్

RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

సంపుటి: 16 సంచిక: 262 ఎడిటర్: కె.యువరాజ్ గురువారం 2-7-2026 పేజీలు: 4 వెల: రూ.3/-

వన్ నేషన్
దినపత్రికను
ఆదరిస్తున్న పాఠకులకు,
ప్రకటనకర్తలకు,
శ్రేయోభిలాషులకు
మా హార్థిక
శుభాకాంక్షలు

## ఏఐ మెదడు.. ఇన్‌ఫ్రా శరీరం




**- భారత్‌లోకి ఫిజికల్ ఇంటెలిజెన్స్ సేవలు - వచ్చే 3-4 ఏళ్లలో రూ.4,750 కోట్ల పెట్టుబడులు - ట్రాఫిక్ నిర్వహణకు ఏఐని వాడండి - మేఘా ఎండీ, అనలాగ్ సీఈవోతో భేటీలో సీఎం**

**హైదరాబాద్, జులై 1 (వన్‌నేషన్):** మేఘా ఇంజనీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (ఎంఈఐఎల్).. భారత్‌లోకి తొలిసారిగా ఫిజికల్ ఇంటెలిజెన్స్ సొల్యూషన్స్‌ను అందుబాటులోకి తీసుకురానుంది. ఇందుకోసం అబుదాబీ కేంద్రంగా ఉన్న టెక్నాలజీ సంస్థ 'అనలాగ్'తో కలిసి ఎంఈఐఎల్ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ మేరకు బుధవారం ఇక్కడ ఎంసీఆర్‌హెచ్‌ఆర్‌డీలోని బోధి పెవిలియన్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో.. ఎంఈఐఎల్ మేనేజింగ్ డైరెక్టర్ పీవీ కృష్ణా రెడ్డి, అనలాగ్ వ్యవస్థాపకుడు, సీఈవో అలెక్స్ కిప్‌మన్ అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన తదుపరి తరం ఇంటెలిజెంట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఆధారిత పరిష్కారాలు, హైదరాబాద్ ట్రాఫిక్ పైలట్ ప్రాజెక్టు వివరాల గురించి వారు ముఖ్యమంత్రికి వివరించారు. సెన్సర్లు, రోబోటిక్స్, ఫిజికల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతతో ట్రాఫిక్ రద్దీని ముందుగానే గుర్తించడం, సిగ్నళ్లను స్వయంచాలకంగా నియంత్రించడం, నీటి లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేపట్టడం, అవసరానికి అనుగుణంగా విద్యుత్ వినియోగాన్ని నిర్వహించడం, అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలకు గ్రీన్ కారిడార్ కల్పించడం వంటివి సాధ్యమవుతాయని సీఎంకు తెలిపారు. కాగ్నిటివ్ సిటీస్ రూపకల్పనకు ఉన్న అవకాశాలను ఆయనకు వివరించగా.. రాజధాని హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిర్వహణకు కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సాంకేతికతను వినియోగించాలని సీఎం వారికి సూచించారు. నగరంలోని అన్ని ట్రాఫిక్ సిగ్నళ్లనూ ఒకే వ్యవస్థలో అనుసంధానం చేసి, ట్రాఫిక్ రద్దీకి అనుగుణంగా స్వయంచాలకంగా పనిచేసే విధానాన్ని అమలు చేయాలన్నారు. వాతావరణ పరిస్థితుల్లో వచ్చే మార్పులను సైతం పరిగణనలోకి తీసుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేలా సాంకేతికతను ఉపయోగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ప్రభుత్వ సలహాదారు కె.రామకృష్ణారావు, ఇన్వెస్ట్ సీఈవో, హైదరాబాద్

2లో

## ఎందుకింత కక్ష?




**- నాడు మూడు ముక్కలు.. ఇప్పుడేమో మావిగన్ - - ప్రజాస్వామ్యం, శాంతి కావాలంటే గొడ్డలి పార్టీని తరిమేయాలి: సీఎం చంద్రబాబు - నెల్లూరు జిల్లాలో పింఛన్లు పంపిణీ**

**నెల్లూరు, జులై 1 (వన్‌నేషన్):** ఒక్కసారి అధికారం ఇచ్చిన పాపానికి గొడ్డలి పార్టీ రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు మండిపడ్డారు. "ఒక రాజధాని మీద ఎందుకు ఇంత కక్ష? రాష్ట్రానికి ఒక రాజధాని ఉండటాన్ని ఇంతలా, ఇన్ని రకాలుగా వ్యతిరేకించే పార్టీని రాజకీయ పార్టీ అంటారా? ఇలాంటి పార్టీ మనకు అవసరమా? ప్రజలే ఆలోచించుకోవాలి." అని సీఎం అన్నారు. రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్‌లో తీర్మానం చేస్తే గొడ్డలి పార్టీ దానిని వ్యతిరేకించిందని, ఇప్పుడు కొత్తగా మావిగన్ అని అంటోందని ఆయన ఆగ్రహించారు. నెల్లూరు జిల్లా చిల్లకూరు మండలం పున్నపువారిపాలెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను సీఎం అందించారు. అనంతరం 'పేదల సేవలో' ప్రజావేదికపై ఆయన ప్రసంగించారు. "ప్రపంచ దేశాల్లో ఏ రాష్ట్రంలో లేనంత గొప్పగా 25 రకాల సామాజిక పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. రెండేళ్లలోనే పింఛన్ల కోసం రూ. 65,598 కోట్లు ఖర్చు చేశాం. ప్రతి నెలా మొదటి తేదీ వచ్చిందంటే ఆ నెల మొత్తం పడిన శ్రమనంతా మరిచిపోతా. పేదల మధ్య గడపడం నాకెంతో తృప్తి." అని వ్యాఖ్యానించారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కట్టుబడిన విధానాన్ని వివరిస్తూ, అరాచకాలు సృష్టించాలని ప్రయత్నించే వారిని ఉక్కుపాదం కింద అణచివేస్తామని హెచ్చరించారు. ఆయన ఇంకా ఏమన్నారంటే..

### నాతోనే కన్నీళ్లు పెట్టించిన సైకోలు వీళ్లు..

"తీవ్రవాదులు నన్ను చంపడానికి క్లెమోర్‌మైన్లు పేల్చినప్పుడు కూడా నేను కంట తడి పెట్టలేదు. అలాంటిది నా భార్య గురించి అసెంబ్లీ సాక్షిగా అవమానకరంగా మాట్లాడినప్పుడు మాత్రం, ఉక్కుమనిషినైన నేనే తట్టుకోలేక, కన్నీళ్లు పెట్టుకున్నాను. కుటుంబ సభ్యులను అవమానించడం ద్వారా మమ్మల్ని కుంగదీయాలని సైకో నాయకుడు తన మనుషులను రెచ్చగొడుతున్నాడు. మొన్న గొడ్డలి పార్టీ మాజీ మంత్రి... దళిత మహిళ అయిన హోం మంత్రి అనితను అవమానకరంగా మాట్లాడాడు. నిన్న నా మిత్రుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కుమార్తె గురించి

2లో

## ధరణి, భూభారతి.. పోర్టళ్ల అక్రమాలపై ప్రత్యేక కమిటీ

**- ధరణి పోర్టల్ సిస్టమ్ నిర్మాణంలో భద్రతా లోపాలు - వివరాలు వెల్లడించిన రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్**



**హైదరాబాద్, జులై 1 (వన్‌నేషన్):** ధరణి, భూభారతి పోర్టళ్లలో జరిగిన అక్రమాల నిగ్గుతేల్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. ధరణి పోర్టల్ రూపకల్పనలోనే భద్రతా లోపాలు ఉండటం, కొన్ని అక్రమ శక్తులు అనధికారిక ఎంట్రీలు చేసినట్లు గుర్తించిన నేపథ్యంలో నష్టనివారణకు చర్యలు ప్రారంభించింది. ధరణి, భూభారతి పోర్టళ్లలో వెలుగులోకి వచ్చిన అక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని రెవెన్యూ శాఖ కార్యదర్శి డీఎస్ లోకేశ్‌కుమార్ తెలిపారు. ఈ అంశంపై బుధవారం సచివాలయంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ధరణి పోర్టల్‌పై కొనసాగుతున్న ఫోరెన్సిక్ ఆడిట్ పురోగతిపై కొన్ని ఆందోళనకర అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. ధరణి పోర్టల్ సిస్టమ్ నిర్మాణంలో సహజసిద్ధమైన భద్రతా లోపాలు ఉన్నాయని, వాటిని కొన్ని అక్రమ శక్తులు దుర్వినియోగం చేసి.. కొన్ని మాడ్యూళ్ల ద్వారా అనధికారిక ఎంట్రీలు చేసినట్లుగా గుర్తించినట్లు తెలిపారు. అలాగే 'నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్' (ఎన్ఐసీ) రూపొందించిన భూ భారతి పోర్టల్ కూడా ధరణి ఆధారిత సాంకేతిక నిర్మాణాన్ని అనుసరించడంతో అదే తరహా లోపాలకు గురయ్యే అవకాశం ఉందని గుర్తించినట్లు

## నేడు మావిగన్.. రేపు బెంతాహై!

**- జగన్‌పై లోకేశ్ విసుర్లు**



**తిరుపతి జులై 1 (వన్‌నేషన్):** 'నాడు అమరావతికి జై అన్నాడు. అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు రాజధానులని ఊదరగొట్టాడు. ఇప్పుడు మావిగన్ అంటూ కొత్త పల్లవి అందుకున్నాడు. రేపు బెంతాహై (బెంగుళూరు, తాడేపల్లి, హైదరాబాద్) అని జగన్ ప్రకటించినా ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు' అని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్ అన్నారు. రేణిగుంట సమీపాన జరిగిన తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గ టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. 'మన పార్టీకి తెలుగు యువత, తెలుగు రైతు, తెలుగు మహిళ వంటి అనుబంధ సంఘాలుంటే.. గొడ్డలి పార్టీకి బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్, సైకో బ్యాచ్ వంటి అనుబంధ సంఘాలున్నాయి. వారి నేరచరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. శాంతిభద్రతల గురించి జగన్ మాట్లాడడం హాస్యాస్పదంగా ఉంది. వైసీపీ ఎమ్మెల్సీ ఒక దళిత డ్రైవర్‌ను చంపి డోర్ డెలివరీ చేస్తే ఇప్పటివరకు సస్పెండ్ చేయలేదు. మాటతప్పను.. మడమ తిప్పను అంటుంటారు. అబద్ధాలు వాళ్లు అంత అందంగా చెబుతారు.. మనం నిజం కూడా ఆ విధంగా చెప్పలేకపోతున్నాం. గొడ్డలి పార్టీ వాళ్లు చేసిన అరాచకాలు, వేధింపులు, అహంకారం వంటి అవలక్షణాల జబ్బు మనకు రాకుండా చూసుకోండి. ఒకవేళ ఎవరికైనా వస్తే వ్యాక్సిన్ వేస్తా. ఎవరినీ వదిలిపెట్టను. మళ్లీ గొడ్డలి పార్టీ వస్తే మా పరిస్థితి ఏంటని పారిశ్రామికవేత్తలు భయపడుతున్నారు' అని చెప్పారు.

వన్ నేషన్
RNI NO. APTEL/2010/33523 తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

అసలైన అక్షర జ్ఞానాన్ని తెలియజేస్తూ విలువలతో కూడిన జీవన శైలిలో ప్రేరణ కలిగించే విషయాలపై అవగాహన కలిగిస్తూ ప్రజల పక్షాన నిలబడాలని అనుకుంటున్నారా?

బాధ్యతయుతమైన జర్నలిజంలో రాణించాలనుకుంటున్నారా?

అయితే రండి...

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా జిల్లాలు, మండలాల వారీగా పనిచేసే విలేకరులు కావలెను.






9948222240

# ఎర్రగడ్డ ఆసుపత్రిలో కౌన్సిలింగ్ సేవలు

**- నెల రోజుల్లో 17 మంది రోగులు కుటుంబాల చెంతకు**




**హైదరాబాద్, జులై 1 (వన్‌నేషన్):** రోగులకు సహాయం చేయడానికి హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ (హెచ్చెచ్ఎఫ్)తో ప్రభుత్వ ఆధ్వర్యంలో నడుస్తున్న ఎర్రగడ్డ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ (ఐఎంహెచ్) చేతులు కలిపింది. ఈ కలయికతో ప్రత్యేక సైకియాట్రిక్ సోషల్ కౌన్సిలర్ల బృందాన్ని రంగంలోకి దించారు. చికిత్స పూర్తయినా.. కుటుంబ సభ్యులు తీసుకెళ్లని రోగులను తిరిగి వారి ఇళ్లకు చేర్చడమే లక్ష్యంగా ఇది ప్రారంభమైంది. ఈ కౌన్సిలింగ్ సేవల ద్వారా గత 30 రోజుల్లో 17 మంది రోగులను తమ కుటుంబాల చెంతకు చేర్చారు. ఈ ప్రత్యేక కౌన్సిలింగ్ సేవలను, రోగుల కోసం ఆధునీకరించిన మౌలిక వసతులను ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్ హెల్త్ సూపరింటెండెంట్ డాక్టర్ కే శివప్రసాద్ ఈరోజు అధికారికంగా ప్రారంభించారు. ఈ కౌన్సిలింగ్ సేవలు ఆసుపత్రిలోని వివిధ విభాగాలలో అందుబాటులో కలవు. డిశ్చార్జ్ వార్డ్, డీ-అడిక్షన్ వార్డ్, క్లినికల్ సైకాలజీ విభాగం, ఇన్-పేషెంట్ వార్డులు, ఓపీడీ బ్లాక్, ఫార్మసీ బ్లాక్లో కౌన్సిలర్లు రోగులకు సహాయం అందిస్తారు. ఆసుపత్రి జారీ చేసిన రోస్టర్ (విధి విధానాల పట్టిక) ప్రకారం మొత్తం ఐదుగురు సైకియాట్రిక్ సోషల్ వర్కర్లను విధుల్లో నియమించారు. ఇద్దరు డిశ్చార్జ్ వార్డ్, డీ-అడిక్షన్ వార్డులో, ఒక్కరు క్లినికల్ సైకాలజీ వార్డులో, ఇద్దరు ఓపీడీ విభాగంలో సేవలందిస్తారు.

డీసీ & డీ-అడిక్షన్ వార్డులలో కౌన్సిలర్ల విధులు, వసతుల కల్పన, కుటుంబ మద్దతు, కమ్యూనికేషన్, రోగుల సామాజిక భాగస్వామ్యాన్ని పెంపొందించడమే డీసీ (డిశ్చార్జ్), డీ-అడిక్షన్ వార్డులలోని కౌన్సిలర్ల ప్రధాన విధి. రోగులను తిరిగి వారి కుటుంబాలతో కలపడానికి కౌన్సిలర్లు ప్రతిరోజూ వారి కుటుంబ సభ్యులతో మాట్లాడుతుంటారు. ఈ కౌన్సిలింగ్ సేవలు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటివరకు 17 మంది రోగులు విజయవంతంగా తమ కుటుంబాలతో తిరిగి కలిశారు. రోగుల కోసం నిర్వహిస్తున్న ఇతర కార్యక్రమాలు.. శారీరక, మానసిక ఉల్లాసం యోగా, స్ట్రెచింగ్, శ్వాస సంబంధిత వ్యాయామాలు. రోగులు వార్తాపత్రికలు, పుస్తకాలు చదవడం, రాయడం ప్రాక్టీస్ చేయడం కోసం లైబ్రరీ ఏర్పాటు చేశారు.

కాగ్నిటివ్ బిహేవియరల్ యాక్టివిటీస్, బ్రెయిన్ గేమ్స్, రిక్రియేషనల్ థెరపీ, మోటివేషనల్ సెషన్లు నిర్వహిస్తున్నారు. హెల్ప్ డెస్క్ సేవలతో పాటు రోగుల సంక్షేమం కోసం హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ యాబై ప్లాస్టిక్ కుర్చీలు, ఇండోర్ గేమ్స్, వాల్ ఫ్యాన్లు, ఒక పెద్ద స్క్రీన్ ఎల్ఈడీ టీవీని అందించింది. సివిల్ పనులు, మహిళా వార్డులో వాల్ పెయింటింగ్, టాయిలెట్ల ఆధునీకరణ, ఇతర మౌలిక సదుపాయాల మెరుగుదల పనులను చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ సంధ్య, సూపరింటెండెంట్ హెల్పింగ్ హ్యాండ్ ఫౌండేషన్ ప్రతినిధి ముజ్తబా హసన్ ఆస్కారి, తదితరులు పాల్గొన్నారు. మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

# ఏఐ మెదడు.. ఇన్‌ఫ్రా శరీరం

(1వ పేజీ తరువాయి)

మెట్రో రైల్ అదనపు ఎండీ బి.అజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. చెరి సగం భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ జాయింట్ వెంచర్ కోసం రానున్న మూడు నుంచి నాలుగేళ్లలో 30 కోట్ల డాలర్ల నుంచి 50 కోట్ల డాలర్ల (సుమారు రూ.2,850 కోట్ల నుంచి రూ.4,750 కోట్లు) వరకు పెట్టుబడులు పెట్టనున్నట్లు ఎంఈఐఎల్ ఎండీ పీవీ కృష్ణారెడ్డి చెప్పారు. ఫిజికల్ ఇంటెలిజెన్స్‌లో.. యంత్రాలు కేవలం ప్రోగ్రామింగ్‌పై ఆధారపడకుండా, పరిస్థితులకు తగ్గట్టుగా వ్యవహరించడం, సముచిత నిర్ణయాలు తీసుకోవడం వంటి సామర్థ్యాలను కలిగి ఉంటాయని ఆయన తెలిపారు. పట్టణ ప్రాంతాలు ప్రధానంగా ఎదుర్కొంటున్న ట్రాఫిక్, సెక్యూరిటీ వంటి కీలకమైన సమస్యలను పరిష్కరించేందుకు ఫిజికల్ ఇంటెలిజెన్స్ ఎంతగానో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పైలెట్ ప్రాజెక్ట్ ప్రాతిపదికన ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, విద్యుత్ గ్రిడ్ సామర్థ్యం పెంపుతో పాటు విద్య, ఆరోగ్య రంగాల్లో ఈ సొల్యూషన్స్‌ను వినియోగిస్తున్నామని.. వచ్చే మూడు నెలల్లో వీటిని వాణిజ్యపరంగా అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నామని కృష్ణా రెడ్డి చెప్పారు. ఇక.. భారత అవసరాలకు తగ్గట్టుగా ఈ జాయింట్ వెంచర్ ప్రత్యేకంగా టెక్నాలజీ సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేయనుందని అనలాగ్ సీఈఓ అలెక్స్ కిప్‌మన్ వెల్లడించారు.

### ఈవీ కార్ల తయారీలోకి మేఘా..

అంతర్జాతీయ భాగస్వామితో కలిసి ఎలక్ట్రిక్ కార్ల తయారీ అవకాశాలను ఎంఈఐఎల్ పరిశీలిస్తోందని కృష్ణా రెడ్డి తెలిపారు. గ్రూప్‌నకు చెందిన ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ ఇప్పటికే ఎలక్ట్రిక్ బస్సుల తయారీలో కీలకంగా ఉందని, అయితే ఈవీ కార్ల తయారీ మాత్రం బీవైడీతో కాదని ఆయన పేర్కొన్నారు. మూడు నెలల్లో దీనికి సంబంధించిన వివరాలు వెల్లడించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. అలాగే సెల్, బ్యాటరీ మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నట్లు వెల్లడించారు.

# ఎందుకింత కక్ష?

(1వ పేజీ తరువాయి)

అవమానకరంగా పోస్టింగ్‌లు పెట్టారు. కులాల పేరుతో, మతాల పేరుతో రాష్ట్రంలో చిచ్చు రగిలించాలని చూస్తున్నారు. ఇలాంటి వాటికి నేను భయపడే ప్రసక్తి లేదు."

"రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, ప్రజా రంజక పాలన... ఇవీ మా లక్ష్యాలు. వీటి నుంచి మమ్మల్ని ఎవరూ వేరు చేయలేరు. నా ఆడపడుచులను అవమానించినవారు ఎవరైనా సరే వారికి అవే ఆఖరి రోజులు. రాష్ట్రంలో శాశ్వత పేదరిక నిర్మూలన కోసం పవిత్రాశయంతో కూటమి ప్రభుత్వం యజ్ఞం చేస్తుంటే, గొడ్డలి పార్టీ రాక్షసులు దానికి అడ్డంకులు సృష్టిస్తున్నారు. దేశ చిత్రపటంలో రాష్ట్రాన్ని నంబర్ వన్ స్థానంలో నిలపాలి. అభివృద్ధి, సంక్షేమం ప్రజలకు ఇబ్బంది లేని పాలన..ఇవీ నా ప్రయత్నాలు. ఇవే ఆశయాలతో పవన్ కల్యాణ్ చేతులు కలిపారు. ప్రధాని మోదీ కలిసి వచ్చారు. ముగ్గురం కలిసి రాష్ట్రాభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతున్నాం. కానీ ఇది చూసి ఓర్వలేక రోజుకో తప్పుడు న్యూస్‌ను గొడ్డలి పార్టీ నేతలు సృష్టిస్తున్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు రగిలిస్తున్నారు. నేను ఎన్నో పార్టీలను చూశాను. కానీ నేరాలు చేయించే పార్టీని, నేరస్థులను కాపాడే పార్టీని, నేరస్థులతో రాజకీయాలు చేయించే పార్టీని నా 50 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎప్పుడూ, ఎక్కడా చూడలేదు. విజయవాడలో ఒక వ్యక్తి మిస్ అయ్యాడు.


# మానవత్వం చాటిన స్థానికం దినపత్రిక ఎడిటర్

## డాక్టర్,కొండ మల్లేశం గౌడ్



**యాదాద్రి భువనగిరి జిల్లా: రామన్నపేట జూలై 01 (వన్ నేషన్) :** చౌటుప్పల్ బస్టాండ్ వద్ద గత నాలుగు రోజులుగా అనాథలా తిరుగుతున్న వృద్ధుడు సుబ్రహ్మణ్యంను గుర్తించిన స్థానికం దినపత్రిక ఎడిటర్ డాక్టర్ కొండ మల్లేశం గౌడ్ మానవత్వంతో స్పందించారు. వృద్ధుడిని కలిసి తన వంతుగా రూ.500 ఆర్థిక సహాయం అందించడంతో పాటు,వెంటనే చౌటుప్పల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మన్మథరావుకు సమాచారం అందించారు. సీఐ ఆదేశాల మేరకు పెట్రోలింగ్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, డ్రైవర్ సైదులు సంఘటనా స్థలానికి చేరుకుని వృద్ధుడిని సురక్షితంగా చౌటుప్పల్ "అమ్మ నాన్న" ఆశ్రయ కేంద్రానికి తరలించారు. అనంతరం వృద్ధుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించి,వారిని గుర్తించి సురక్షితంగా అప్పగించేలా చర్యలు చేపట్టాలని పెట్రోలింగ్ సిబ్బందికి సూచించినట్లు డాక్టర్ కొండ మల్లేశం గౌడ్ తెలిపారు.

# ఏరువాక అగ్రి ఎక్సలెన్స్ అవార్డ్స్-2026 మరియు రైతు రక్ష వెబ్‌సైట్ ప్రారంభం





**హైదరాబాద్, జులై 1 (వన్‌నేషన్):** నవ నిర్మాణ్ ఫౌండేషన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహించిన ఏరువాక అగ్రి ఎక్సలెన్స్ అవార్డ్స్--2026 (2వ ఎడిషన్) కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ రంగంలో విశేష సేవలు అందించిన ప్రగతిశీల రైతులు, వ్యవసాయ శాస్త్రవేత్తలు, అగ్రి ఎంటర్ప్రెన్యూర్స్, సామాజిక సేవకులను అవార్డులతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా శ్రీ అన్నె సత్యనారాయణ, ఖర్జూరం రైతు కు ప్రగతి శీల రైతు అవార్డు ను బహుకరించారు. నవ నిర్మాణ్ ఫౌండేషన్ సీఈఓ పొన్నాన జగదీశ్వరరావు మాట్లాడుతూ, వ్యవసాయం పండుగలా ఉండాల్సిన సమయంలో ఎంతోమంది చిన్న, సన్నకారు రైతులు అప్పుల భారం, పంట నష్టాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొన్నేళ్లలో వేలాది మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడినట్లు అధికారిక నివేదికలు సూచిస్తున్నాయని పేర్కొన్నారు. ఇకపై ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి రాకూడదనే లక్ష్యంతో "రైతు రక్ష" అనే ప్రత్యేక క్రౌడ్ ఫండింగ్ వెబ్‌సైట్‌ను రూపొందించినట్లు తెలిపారు. పంట నష్టపోయిన రైతులు తమ పంట వివరాలు, అవసరమైన వ్యక్తిగత సమాచారం, బ్యాంకు ఖాతా వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకుంటే, పరిశీలన అనంతరం క్రౌడ్‌ఫండింగ్ ద్వారా దేశవ్యాప్తంగా ఎవరైనా నేరుగా ఆ రైతు బ్యాంకు ఖాతాకు ఆర్థిక సహాయం అందించే విధంగా ఈ వేదిక పనిచేస్తుందని వివరించారు.

"ఒక్క రైతును కాపాడగలిగినా అదే మా ఫౌండేషన్‌కు అతిపెద్ద విజయం. రైతు ఒంటరివాడు కాదనే నమ్మకాన్ని ప్రతి రైతుకు కల్పించడమే 'రైతు రక్ష' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం. సమాజంలోని ప్రతి ఒక్కరూ తమకు చేతనైన సహాయాన్ని అందించి రైతు కుటుంబాలకు అండగా నిలవాలని" పొన్నాన జగదీశ్వరరావు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి రైతులు, వ్యవసాయ నిపుణులు, సామాజిక ప్రముఖులు, వివిధ రంగాల ప్రతినిధులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# డాక్టర్స్ డే సందర్భంగా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వైద్యులకు ఘన సత్కారం



**కూకట్పల్లి ప్రతినిధి, జూలై 1 (వన్ నేషన్):** డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హెచ్.ఎ.ల్ మెడికల్ సెంటర్‌లో మెడికల్ చీఫ్ డా. సుమంత్ చంద్ర ని, అలాగే డాక్టర్లు డా. యమున వాణి డా. నిఖిల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యునియన్ అధ్యక్షులు & కన్వీనర్ వెంకటాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ , కర్క నాగరాజు, జాయింట్ సెక్రటరీలు వడ్డే నాగార్జున , నాగరాజు గతదితరులు పాల్గొన్నారు. వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ల సేవలను కొనియాడుతూ, వారి అంకితభావానికి హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

# శ్రీరాముడిపై రాహుల్ గాంధీ ది భక్తి.. మోడీది ఓట్ల రాజకీయం



**హైదరాబాద్, జులై 1 (వన్‌నేషన్):** నెహ్రూ శ్రీరాముడి ఆదర్శాలతో ప్రజలను పరిపాలించారు. మోడీ కేవలం శ్రీ రాముడి పేరుతో రాజకీయంగా బతుకుతున్నారు. రాహుల్ గాంధీ... రాహుల్ గాంధీ కుటుంబానికి బీజేపీ మోడీకి ఉన్న తేడా ఇదే. అయోధ్యలో శ్రీ రాముడి గుడిలో జరిగిన దొంగతనాన్ని చిన్న విషయం అన్న రామచంద్రరావు... ఇదే కాంగ్రెస్ పరిపాలనలో జరిగితే దేశం అంతా రాద్ధాంతం చేసే వాళ్ళు కదా మీరు. అలాంటి మీకు విలువలు ఎక్కడివి? కేటీఆర్ నువ్వు ఫ్రీగా ఉన్నావు... సీఎం రేవంత్ రెడ్డి మీ నాయన చేసిన అప్పులు.. మిత్తిలు కడుతూ బిజీ గా ఉన్నాడు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సీఎం రేవంత్ రెడ్డి..ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత విద్యుత్తు, సన్న బియ్యం, తెల్ల రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు రుణమాఫీ..రైతు భరోసా ఇస్తున్నారు.

సీఎం వీటిని అమలు చేశాడు.. మిగిలినవి అమలు చేయడానికి తిరుగుతున్నాడు. నీకు టైం ఇప్పుడు ఇవ్వలేడు... నువ్వు వర్కింగ్ ప్రెసిడెంట్గా రా... నేను వర్కింగ్ ప్రెసిడెంట్ గా నేను ... నాతో పాటు కాంగ్రెస్ నేతలు వస్తారు. నువ్వు సిద్ధం ఐతే చెప్పు. అయోధ్య రామ మందిరం దొంగతనం జరిగింది. అయోధ్య శ్రీరామ మందిరం కి వెళ్ళే భక్తులు హుండీ లో వేసిన డబ్బులు దోచుకున్నారు. బీజేపీ నేతలు... ప్రధాని మోడీ ఒక్క మాట కూడా మాట్లాడటం లేదు. మోడీ మాట్లాడడు... అమిత్ షా నోరు విప్పరు. యూపీ లో సీఎం కూడా బీజేపీనే. ఎవరూ ఏం మాట్లాడటం లేదు. రాహుల్ గాంధీ... ఎంపీలను పంపించారు. బీజేపీ ప్రజల విశ్వాసం కోల్పోయింది. ఇన్నేళ్లు రాముడి పేరును రాజకీయం కోసం వాడుకున్నారు.కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంది అంటే... శ్రీ రాముడి వల్లనే. దేవుడి పేరుతో అధికారం లోకి వచ్చిన బీజేపీ .. ఇప్పటి వరకు మోడీ ఎందుకు మాట్లాడడు. శ్రీరాముడిని ఓటు బ్యాంక్ గానే చూస్తారా..? మీ ప్రభుత్వం ... భద్రత మీ చేతిలో ఉంది ... ట్రస్ట్ కూడా ఏర్పాటు చేశారు. మోడీ...అమిత్ షా.. యోగి పరిధిలోనే ఉంది కదా అయోధ్య ట్రస్ట్. ప్రధాని మోదీ ఇప్పటికైన నోరు విప్పాలి. మహాత్మాగాంధీ కూడా రఘుపతి రాఘవ రాజారాం అనే. నెహ్రూ హయంలో రాముడి పాలన కొనసాగింది. రామచందర్ రావు చిన్న విషయం అంటున్నావు. ఇది చిన్న విషయమా...?. చిన్న విషయంగా కనిపిస్తుందా మీకు. శ్రీరాముడి గుడిలో దొంగతనం చిన్నదా..? కేంద్రంలో బీజేపీ అధికారంలో లేకుంటే...రాద్ధాంతం చేస్తుండే వాళ్ళు. మీరు అధికారంలో ఉండి రాముడి గుడిలో దొంగతనం జరిగితే చిన్న విషయమా..? అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే.. బీజేపీ నానా యాగీ చేసేది. మేము మతాలను ..కులాలను కలుపుతం. బీజేపీ..కులాలు.. మతాల విడదీస్తారు. కనీసం ప్రధాని క్షమాపణ చెప్పాలి. కేటీఆర్ కి జగ్గారెడ్డి కౌంటర్. కేటీఆర్ ఖాళీగా ఉన్నాడు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాకా..ఉచిత బస్సు మొదలైంది. ప్రతిపక్ష పార్టీ కేటీఆర్ కి ఏం పని లేదు. .రేవంత్ బిజీ ఉన్నాడు. రేవంత్... ఖిఎతీ చేసిన అప్పులు కట్టే పని... పథకాలు పైసలు జమ చేసే పనిలో ఉన్నాడు. ఇందిరమ్మ ఇళు ్లు...ఉచిత విద్యుత్ ఇవ్వట్లేదా..? కేటీఆర్ ఏం అన్నా... రేవంత్ సీఎం నే. సీఎం కాదు అనలేడూ కేటీఆర్. డబ్బులు లేని సంసారం లో డబ్బులు తేవడానికి రేవంత్ కి సరిపోతుంది. మీ నాన్న చేసిన అప్పులకే మిత్తి కడుతున్నాడు. అదీ ఎందుకు చెప్పకు. కేటీఆర్...రేవంత్ ను పొగడలేవ్. ప్రతిపక్ష నాయకులు గా రేవంత్ ను తిడతారు.

RTC ఉద్యోగులను దీ=ూ వాళ్ళు సంక నాకించారు. పదేళ్లు RTC నీ అధోగతి చేశారు.. ఇప్పుడు మాట్లాడుతున్నారు. ప్రతిపక్ష పార్టీ గా కేటీఆర్ ఏదైనా మాట్లాడొచ్చు. కానీ ఆయన అడిగిన అన్నిటికి సమాధానం చెప్పాల్సిన పని లేదు. తెలంగాణ లో BRS.. కాంగ్రెస్ మధ్యనే పోటీ. బీజేపీ పోటీలో ఉండదు. అది మోడీ కి కూడా తెలుసు. దీయిజూ నాయకుల్లో రోజూ భాగ్యలక్ష్మి అమ్మవారి గుడికి వెళ్ళి కొబ్బరి కాయ కొడతారా..? బండి సంజయ్..కిషన్ రెడ్డి...ఎన్నికల సమయంలోనే భాగ్యలక్ష్మి గుడికి వెళ్తారు. రోజు అమ్మవారి గుడికి పోయే ఒక్కడి పేరు చెప్పండి.

# రోహింగ్యాలకు విద్యాసంస్థల్లో అడ్మిషన్లు

## సాక్ష్యాలతో నిరూపించిన శ్రీరాములు అందెల



**బాలాపూర్ (వన్ నేషన్):** మహేశ్వరం నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్ అందెల శ్రీరాములు, భాగ్యనగర్ జిల్లా బీజేపీ అధ్యక్షులు నిరంజన్ యాదవ్ తో కలిసి యాకత్‌పురా నియోజకవర్గంలోని ఈదీ బజార్‌లో ఉన్న నూరియా జూనియర్ కాలేజీని సందర్శించారు. ఈ సందర్భంగా రాయల్ కాలనీలో నివసిస్తున్న కొంతమంది రోహింగ్యాలకు సంబంధిత కాలేజీలో అక్రమంగా అడ్మిషన్లు కల్పించారని కాలేజీ సిబ్బందిని అడగగా వారు వివారాలను శ్రీరాములుకి అందించారు. ఈ సందర్భంగా యాజమాన్యం సంబంధిత విద్యార్థులు పదవ తరగతి బోనఫైడ్ సమర్పించి కాలేజీలో అడ్మిషన్లు పొందినట్టు కాలేజ్ వారు వివరించారు. ఈ నేపథ్యంలో స్థానిక ఎంఐఎం మాజీ కార్పొరేటర్ మరియు బీజేపీ నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న సంతోష్‌నగర్ సీఐతో పాటు పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చి ఇరువర్గాలను శాంతింపజేశారు.



# డాక్టర్స్ డే సందర్భంగా హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో వైద్యులకు ఘన సత్కారం



**కూకట్పల్లి ప్రతినిధి, జూలై 1 (వన్ నేషన్):** డాక్టర్స్ డే సందర్భంగా బుధవారం హిందూస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో హెచ్.ఎ.ల్ మెడికల్ సెంటర్‌లో మెడికల్ చీఫ్ డా. సుమంత్ చంద్ర ని, అలాగే డాక్టర్లు డా. యమున వాణి డా. నిఖిల్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించి డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యునియన్ అధ్యక్షులు & కన్వీనర్ వెంకటాద్రి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ , కర్క నాగరాజు, జాయింట్ సెక్రటరీలు వడ్డే నాగార్జున , నాగరాజు గతదితరులు పాల్గొన్నారు. వైద్య సేవలను అందిస్తున్న డాక్టర్ల సేవలను కొనియాడుతూ, వారి అంకితభావానికి హిందూస్తాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు డాక్టర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు.

# కార్యకర్తలే పార్టీకి వెన్నెముక : వైఎస్ జగన్ మోహన్ రెడ్డి



**ఎమ్మిగనూరు జూలై 1 ఎ.ఎ యూసుఫ్ (వన్ నేషన్):** ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పార్టీ పరిస్థితులు, వర్గ పోరు, అంతర్గత విభేదాలపై అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారికి సమగ్రంగా వివరించిన గోనెగండ్ల మండల మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి అరుణరెడ్డి. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయం తాడేపల్లిలో పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారిని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గోనెగండ్ల మండల మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి అరుణరెడ్డి గారు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులపై పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు ప్రత్యేకంగా ఆరా తీశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం, కార్యకర్తల మనోభావాలు, నాయకుల మధ్య సమన్వయం, గ్రామస్థాయిలో పార్టీ పరిస్థితులు తదితర అంశాలపై అధినేత క్షుణ్ణంగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనికి స్పందించిన శ్రీమతి అరుణరెడ్డి గారు ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రస్తుతం నెలకొన్న పార్టీ పరిస్థితులను అధినేతకు పూర్తిస్థాయిలో వివరించారు. ముఖ్యంగా పార్టీలో చోటుచేసుకుంటున్న వర్గ పోరు, అంతర్గత విభేదాలు, సమన్వయ లోపం వల్ల క్షేత్రస్థాయిలో కార్యకర్తలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, పార్టీ బలోపేతంపై వాటి ప్రభావాన్ని అధినేత దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామాల వారీగా కార్యకర్తల అభిప్రాయాలు, ప్రజల స్పందన, పార్టీ పట్ల ఉన్న విశ్వాసం, సంస్థాగతంగా తీసుకోవాల్సిన చర్యలపై కూడా సవివరంగా నివేదించారు.

అదేవిధంగా పార్టీని మరింత బలోపేతం చేయాలంటే నాయకులంతా వ్యక్తిగత భేదాభిప్రాయాలను పక్కనబెట్టి కార్యకర్తల మనోభావాలకు ప్రాధాన్యతనిస్తూ సమిష్టిగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందని శ్రీమతి అరుణరెడ్డి గారు అభిప్రాయపడ్డారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న కార్యకర్తలకు మరింత ప్రోత్సాహం అందేలా చర్యలు తీసుకోవాలని కూడా అధినేత దృష్టికి తీసుకువచ్చారు.

శ్రీమతి అరుణరెడ్డి వివరించిన ప్రతి అంశాన్ని శ్రద్ధగా ఆలకించిన పార్టీ అధినేత శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పార్టీ మరింత బలోపేతం అయ్యేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని, కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని పేర్కొంటూ ప్రతి ఒక్కరూ ఐక్యతతో పనిచేసి పార్టీని ప్రజల్లో మరింత బలంగా నిలబెట్టాలని సూచించినట్లు తెలిసింది. ఈ భేటీ ఆత్మీయ వాతావరణంలో కొనసాగగా, ఎమ్మిగనూరు నియోజకవర్గంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత బలోపేతం, కార్యకర్తల ఐక్యత వంటి కీలక అంశాలపై సుదీర్ఘంగా చర్చ జరిగినట్లు సమాచారం.

# ధరణి, భూభారతి.. పోర్టళ్ల అక్రమాలపై ప్రత్యేక కమిటీ

(1వ పేజీ తరువాయి)

పేర్కొన్నారు. ధరణి పోర్టల్‌కు మాడ్యూల్స్ రూపొందించిన వ్యక్తులే దీనివెనుక ఉన్నట్లుగా ప్రభుత్వం అనుమానిస్తోందన్నారు.

ఈ నేపథ్యంలో బాధ్యుల గుర్తింపు, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు, భవిష్యత్తులో పునరావృతం కాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించేందుకు ప్రభుత్వం ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసిందని లోకేశ్‌కుమార్ వెల్లడించారు. మంత్రి పొంగులేటి ఆదేశాల మేరకు ఎన్ఐసీ పూర్తిగా, కొత్తగా అత్యున్నత భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా సరికొత్త సిస్టమ్ ఆర్కిటెక్చర్‌ను అభివృద్ధి చేయాలని సూచించినట్లు వివరించారు. ఈ కమిటీ 15 రోజుల్లోగా ప్రభుత్వానికి తమ నివేదికను సమర్పించనుందని, ఆ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. భూముల రికార్డుల భద్రత, సమగ్రత, పారదర్శకత విషయంలో ప్రభుత్వం రాజీ పడదని స్పష్టం చేశారు.

